నేడే ఎన్నికల నోటిఫికేషన్

- 10వ తేదీ వరకు నామినేషన్లు
- నేటి నుంచి పోస్టల్ బ్యాలెట్
- ఇంటి వద్దే ఓటుకు దరఖాస్తు
- ఈవీఎంల ద్వారానే ఓటింగ్
- ఎన్నికల పరిశీలకుల నియామకం
- ఏర్పాట్లు పూర్తిచేసిన ఎన్నికల సంఘం

హైదరాబాద్, నవంబర్ 2 (నమస్తే తెలంగాణ): తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ శుక్రవారం విడుదల కానుంది. శుక్రవారం నుంచి ఈ నెల 10వ తేదీ వరకు నామినేషన్‌లు స్వీకరిస్తారు. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలకు ఈ నెల 30న పోలింగ్ జరుగనుండగా.. డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు జరుగనుంది. పోలింగ్ ప్రక్రియ మొత్తం ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ (ఈవీఎం)ల ద్వారా నిర్వహించనున్నారు. పోస్టల్ బ్యాలట్, ఇంటి వద్ద ఓటు వేసే వారి కోసం సిద్ధం చేసిన బ్యాలెట్ పేపర్ గులాబీ రంగులో ఉండనుంది. ఎన్నికల రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో ఆదివారం మినహా మిగిలిన రోజుల్లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్‌లు స్వీకరించనున్నారు. నామినేషన్లను ఆన్‌లైన్‌లో పూర్తిచేసి ఆ దరఖాస్తును రిటర్నింగ్ అధికారికి భౌతికంగా సమర్పించాల్సి ఉంటుంది. రిటర్నింగ్ అధికారులుగా నియమితులైన ఆర్డీవోలు, అడిషనల్ కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లకు ఇప్పటికే శిక్షణ పూర్తి చేశారు. నామినేషన్ వేయడానికి వచ్చే రాజకీయ పార్టీల కార్యకర్తలు, నాయకులను ఆర్వో కార్యాలయాలకు వంద మీటర్ల దూరంలోనే నిలిపివేయనున్నారు. అభ్యర్థితోపాటు మరో ఐదుగురిని మాత్రమే లోపలికి అనుమతిస్తారు. ఆర్వో కార్యాలయాలంలో సీసీ కెమెరాలు, వీడియో కెమెరాలు ఏర్పాటు చేశారు. అభ్యర్థులు తమ నామినేషన్, అఫిడవిట్ ఫారాలను సంపూర్ణంగా పూర్తి చేయాల్సి ఉంటుంది. అసంపూర్తిగా ఉంటే ఆర్వో సదరు అభ్యర్థికి నోటీసు జారీచేసి పూర్తి చేయాల్సిందిగా సూచిస్తారు. అప్పటికి కూడా స్పందించకుంటే ఆ నామినేషన్‌ను తిరస్కరిస్తారు. ఇండిపెండెంట్ అభ్యర్థులు ఫ్రీ సింబల్స్‌లో తమకు అనుకూలమైన గుర్తును ఎంపిక చేసుకోవచ్చు. ఒకరి కంటే ఎక్కువ మంది ఒకే గుర్తును కోరుకుంటే లాటరీ విధానంలో కేటాయిస్తారు. అభ్యర్థులు నామినేషన్ వేయడానికి మంచి రోజు కోసం చూస్తున్నారు. ఈనెల 8 నుంచి 10 వరకు మంచి రోజులు ఉన్నాయని సమాచారం. ఈ మూడు రోజుల్లోనే అధిక సంఖ్యలో నామినేషన్‌లు దాఖలయ్యే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

నేటి నుంచే పోస్టల్ ఓటుకు దరఖాస్తు

రాష్ట్రంలో తొలిసారిగా ఇంటి నుంచి ఓటు వేసే సదుపాయాన్ని ఎన్నికల సంఘం దివ్యాంగులకు, 80 యేండ్ల పైబడిన వారందరికి కల్పించింది. అయితే ఇలా ఇంటి వద్దనే ఓటు వేయాలనుకొనేవారు ఈనెల 7వ తేదీ లోగా బూత్ లెవల్ ఆఫీసర్ (బీఎల్‌వో) దగ్గర '12డీ' ఫారం ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. వారికి మాత్రమే ఈ సదుపాయం ఉంటుంది. వీరితో పాటుగా 13 అత్యవసర సేవలు అందించే శాఖల సిబ్బంది, ఉద్యోగులు, అధికారులకు పోస్టల్ ఓటు సౌకర్యం కల్పించారు. వీరు ఆయా శాఖల నోడల్ అధికారుల ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. వీరితో పాటు ఎన్నికల విధుల్లో ఉండే ఉద్యోగులు, అధికారులు, సిబ్బందికి కూడా పోస్టల్ బ్యాలట్ సౌకర్యం కల్పించారు. అయితే గతానికి భిన్నంగా ఈ సారి ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులందరికీ ఓ ఫెసిలిటేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేయనుండగా, వారంతా అక్కడే ఓటు వేయాల్సి ఉంటుంది. ఈ సారి పోస్టల్ ఓటు హక్కు, ఇంటి వద్దే ఓటు హక్కు వినియోగించుకునే దాదాపుగా 13 లక్షలకు పైగా అర్హులు ఉన్నారు.

రాష్ట్రంలో అసెంబ్లీ నియోజకవర్గాలు **119**

మొత్తం ఓటర్లు **3.17 కోట్లు**

పురుషులు **1.58 కోట్లు** | మహిళలు **1.58 కోట్లు**

ట్రాన్స్‌జెండర్స్ **2557** | దివ్యాంగులు **5.06 లక్షలు** | 80 ఏండ్లు దాటిన వారు **4.43 లక్షలు**

100 ఏండ్లు దాటిన వారు **7,689** | సర్వీసు ఓటర్లు **15,338** | 18, 19 వయస్సు ఉన్న ఓటర్లు **8.11 లక్షలు**

పోలింగ్ స్టేషన్‌లు **35,356** | పట్టణ పోలింగ్ స్టేషన్‌లు **14,458**

గ్రామీణ పాంతాల్లో పోలింగ్ స్టేషన్‌లు **20,898**

ఎస్టీ రిజర్వ్‌డ్ **12** | ఎస్సీ రిజర్వ్‌డ్ **19**

ఎన్నికల పరిశీలకుల నియామకం

రాష్ట్రంలో ఎన్నికల పర్యవేక్షణకు కేంద్ర ఎన్నికల సంఘం పరిశీలకులను నియమించింది. సాధారణ పరిశీలకులు, పోలీసు పరిశీలకులను నియమిస్తూ ఆదేశాలు జారీచేసింది. ఇప్పటికే 60 మంది వ్యయ పరిశీలకులను నియమించారు. సాధారణ పరిశీలకులుగా ఇతర రాష్ట్రాలకు చెందిన 67 మంది ఐఏఎస్ అధికారులను నియమించారు. శాంతి భద్రతల పరిశీలకులుగా 39 మంది ఐపీఎస్ అధికారులను నియమించారు. వీరు ఈనెల 10 నుంచి రాష్ట్రానికి వచ్చి వారికి కేటాయించిన నియోజకవర్గాల్లో పనిచేయనున్నారు. వీరి ఫోన్ నంబర్లను సైతం ప్రజలకు అందుబాటులో ఉంచుతారు. ఇతర రాష్ట్రాలకు చెందిన ఒక్కొక్కరిని రెండు నియోజకవర్గాలకు పరిశీలకులుగా నియమించారు.

సికింద్రాబాద్‌లోని యశోద దవాఖానలో చికిత్స పొందుతున్న ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిని పరామర్శిస్తున్న మంత్రులు హరీశ్‌రావు, మల్లారెడ్డి, ఎంపీలు కేఆర్ సురేశ్‌రెడ్డి, బండి పార్థసారథిరెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

త్వరలో మీ ముందుకొస్తా

అందరి ఆశీస్సులతో ప్రాణాపాయం నుంచి బయటపడ్డా

మెదక్ ఎంపీ, దుబ్బాక బీఆర్‌ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి

దుబ్బాక టౌన్/దుబ్బాక, నవంబర్ 2: త్వరలో మీ ముందుకొస్తానని, ప్రజలు, కార్యకర్తలు ఎవరూ టెన్షన్ పడొద్దని, భగవంతుని దయ వల్ల ప్రాణాపాయం తప్పిందని మెదక్ ఎంపీ, దుబ్బాక అసెంబ్లీ బీఆర్‌ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. దుండగుడి చేతిలో హత్యాయత్నానికి గురై సికింద్రాబాద్ యశోద దవాఖానలో చికిత్స పొందుతూ కోలుకుంటున్న ఆయన.. గురువారం సాయంత్రం దుబ్బాక నియోజకవర్గ ప్రజలకు తన సందేశాన్ని అందించారు. 'భగవంతుని దయ వల్ల, ప్రజల ఆశీస్సులతో ప్రాణాపాయం నుంచి బయటపడ్డ. ఇప్పుడిప్పుడే దవాఖానలో కోలుకుంటున్న. మరో వారం రోజుల్లో మీ ముందుకు వస్తా. నియోజకవర్గ ప్రజలు, బీఆర్‌ఎస్ శ్రేణులు నా గురించి ఎవ్వరూ కూడా టెన్షన్ పెట్టుకోవద్దు. త్వరలోనే మీ ముందుకు వస్తా'నని కొత్త ప్రభాకర్‌రెడ్డి తెలిపారు.

మీడియాపై మైనంపల్లి రోహిత్ గూండాగిరి

- జర్నలిస్టుల పట్ల దురుసు ప్రవర్తన
- ఓ రిపోర్టర్ ఫోన్ లాక్కున్న మైనంపల్లి వర్గీయుడు
- 15 నిమిషాలపాటు నిర్బంధించి ఫోన్ డాటా డిలీట్
- వ్యతిరేక వార్తలు రాస్తావా అని ఫైర్

రామాయంపేట, నవంబర్ 2: మెదక్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్ గూండాగిరి చేశారు. తనపై వ్యతిరేక వార్తలు రాస్తున్నాడంటూ ఓ జర్నలిస్టులపై దురుసుగా ప్రవర్తించారు. మెదక్ జిల్లా రామాయంపేట మండలం అక్కన్నపేటలో గురువారం మైనంపల్లి రోహిత్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఆ కార్యక్రమాన్ని కవర్ చేస్తున్న ఓ చానల్ రిపోర్టర్ ఫోన్ లాక్కొన్న మైనంపల్లి అనుచరులు.. డాటాను డిలీట్ చేశారు. 15 నిమిషాలపాటు జర్నలిస్టును నిర్బంధించారు. సమాచారం అందుకున్న మిగతా విలేకరులు అక్కడికి చేరుకోగానే, మైనంపల్లి రోహిత్ పలాయనం చిత్తగించారు. తన ప్రచారంలో విలేకరులు ఎవరూ ఉండొద్దని, ఉంటే బాగుండదని మైనంపల్లి రోహిత్ హెచ్చరించడంపై జర్నలిస్టులు మండిపడ్డారు. దీంతో ప్రచారాన్ని మధ్యలోనే ముగించి రోహిత్ వేరే గ్రామానికి వెళ్లిపోయారు. రామాయంపేటలో మైనంపల్లి ఆగడాలు ఎక్కువయ్యాయని, బాధ్యతగల విలేకరులపైనే దాడులకు దిగడంపై మండిపడ్డారు. మైనంపల్లి రోహిత్ తక్షణమే బాధితుడికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇదే విషయమై రామాయంపేట పోలీస్ స్టేషన్‌లో వీడియో జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు.

పోలింగ్‌కు ముందు సరిహద్దులు మూసేయండి

కేంద్రప్రధాన ఎన్నికల కమిషనర్ • ఎన్నికలకు సిద్ధం : సీఎస్

హైదరాబాద్, నవంబర్ 2 (నమస్తే తెలంగాణ): అసెంబ్లీ ఎన్నికలు జరిగే రాష్ట్రాల సరిహద్దులు పోలింగ్ తేదీకి ముందే మూసివేయాలని కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్ ఆదేశించారు. గురువారం ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్నికలు జరుగనున్న ఐదు రాష్ట్రాల సీఎస్‌లు, డీజీపీలతో వర్చువల్‌గా మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికలపై అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆయా రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులను ఆయన సూచించారు. ఎన్నికలు జరుగనున్న రాష్ట్రాల్లో ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎస్ శాంతికుమారి మాట్లాడుతూ తెలంగాణలో జరుగబోయే ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వ యంత్రాంగం సిద్ధంగా ఉందని, శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయని వివరించారు. రాష్ట్రంలో నిఘా పెంచామని, దీని ఫలితంగా రూ.385 కోట్ల మేర నగదు జప్తు చేశారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 17 సరిహద్దు జిల్లాల్లో 166 సరిహద్దు చెక్‌పోస్టులను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. సరిహద్దు రాష్ట్రాలతో సమన్వయం కోసం డీజీపీ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. 28వ తేదీ నుంచి పోలింగ్ జరిగే 30వ తేదీ వరకు రాష్ట్రంలో డ్రైడేగా ప్రకటించినట్టు చెప్పారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా ప్రశాంతంగా ఉన్నాయని, సాధారణ నేర కార్యకలాపాలు కూడా తగ్గుముఖం పట్టాయని డీజీపీ అంజనీకుమార్ వివరించారు. ఈ వీసీలో తెలంగాణ సీఈవో వికాస్‌రాజ్, ఎక్సైజ్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సునీల్‌శర్మ, అదనపు సీఈవో లోకేశ్ కుమార్, జాయింట్ సీఈవో సర్ఫరాజ్ అహ్మద్, రవాణా శాఖ ముఖ్య కార్యదర్శి వాణీప్రసాద్, హోం ప్రిన్సిపల్ సెక్రటరీ జితేందర్, అదనపు డీజీ మహేశ్ భగవత్, జీఏడీ సెక్రటరీ వీ శేషాద్రి, సీఆర్‌పీఎఫ్ ఐజీ చారు సిన్హా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు ntnews.com లో చూడగలరు

బీజేపీలో వద్దంటే టికెట్!

- పువ్వు పార్టీలో వింత పరిస్థితి
- మూడో లిస్టుపై నేతల అసహనం
- జనసేనతో పొత్తు పైనా సాగతీత

హైదరాబాద్/సిటీబ్యూరో, నవంబర్ 2 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర బీజేపీలో వింత పరిస్థితి ఎదురవుతున్నది. కొందరు నేతలు తమకు వద్దని చెప్పినా బీజేపీ అధిష్ఠానం టికెట్లు కేటాయించింది. కాడిపడేసినా జనసేనను 7-8 స్థానాల్లో పోటీచేయాలని కోరుతున్నది. ఈ ఎన్నికల్లో పోటీ చేయబోనని మాజీ ఎమ్మెల్యే బాబుమోహన్ మీడియా ముఖంగా ప్రకటించారు. అయినా, బీజేపీ పెద్దలు ఆయనకు టికెట్ కేటాయించారు. ఆయనతోపాటు చాలామందికి మూడో జాబితాలో సీట్లు కేటాయించారు. వారంతా రాష్ట్ర పెద్దలను కలిసేందుకు సిద్ధమవుతున్నట్టు తెలిసింది. శేరిలింగంపల్లి, తాండూరు, నాగర్‌కర్నూలు, కూకట్‌పల్లి టికెట్లు ఇవ్వాలని జనసేన పట్టుబడుతున్నది. ఇప్పటికే శేరిలింగంపల్లి, తాండూరు టికెట్లలో ఒక్కటి జనసేనకు కేటాయించినా పార్టీకి రాజీనామా చేస్తానని కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ఇప్పటికే హెచ్చరించారు. జనసేనకు కేటాయించొద్దంటూ కూకట్‌పల్లి బీజేపీ నేతలు ఏకంగా పార్టీ కార్యాలయం ఎదుట పోస్టర్లు అతికించారు. ఈ నేపథ్యంలో ఆ నాలుగు టికెట్లకు బదులు రెట్టింపు సంఖ్యలో అంటే 8 టికెట్లు ఇస్తామని వేరే సీట్లు కోరుకోవాలని జనసేనకు బీజేపీ ఆఫర్ ఇస్తున్నట్టు సమాచారం. ముషీరాబాద్ టికెట్ కోసం హర్యానా గవర్నర్ దత్తాత్రేయ, రాజ్యసభ ఎంపీ లక్ష్మణ్ మధ్య మూడు నెలల నుంచి పోరు సాగుతున్నది. తన కూతురు విజయలక్ష్మికి టికెట్ ఇప్పించుకోవాలని దత్తాత్రేయ ఢిల్లీ అధిష్ఠానం వద్ద సకల ప్రయత్నాలు చేశారు. లక్ష్మణ్ కూడా ఆ సీటును తన అనుచరుడికి కేటాయించాలంటూ పట్టుబట్టారు. చివరికి ముషీరాబాద్ టికెట్‌ను లక్ష్మణ్ అనుచరుడు పూస రాజుకు కేటాయి స్తూ బీజేపీ మూడో లిస్టును ప్రకటించింది.

గాంధీ భవన్ ఎదుట రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ నాయకులు..

రేవంత్ దిష్టిబొమ్మ దహనం

- టికెట్ ఇవ్వకపోతే నా దమ్ము చూపిస్తా
- ఇబ్రహీంపట్నం నాయకుడు దండెం రాంరెడ్డి
- గాంధీభవన్ కార్యాలయానికి తాళం

ఇబ్రహీంపట్నం, నవంబర్ 2: గాంధీభవన్‌లో ఆందోళన పర్వం ఆగట్లేదు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి టికెట్లు అమ్ముకుంటున్నాడని ఆరోపిస్తూ నిత్యం ధర్నాలు, ఫ్లెక్సీ దహనాలు జరుగుతూనే ఉన్నాయి. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నించిన సీనియర్ నాయకుడు దండెం రాంరెడ్డి తన అనుచరులతో కలిసి గురువారం హంగామా చేశారు. ధర్నా చేసి, గాంధీభవన్ కార్యాలయానికి తాళం వేశారు. రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీలను చింపివేసి దహనం చేశారు. అనంతరం రాంరెడ్డి మాట్లాడుతూ.. ఇబ్రహీంపట్నం టికెట్ తనకే కేటాయిస్తామని చెప్పి రేవంత్ తనచేత పెద్దఎత్తున డబ్బులు ఖర్చుపెట్టించాడని ఆరోపించారు. ఇబ్రహీంపట్నం బీఫామ్ తనకు ఇవ్వకుంటే రెబల్‌గా పోటీచేసి సత్తా చూపిస్తానని హెచ్చరించారు. అదేసమయంలో కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి, నాయకులు పాశం లక్ష్మీపతిగౌడ్, కోదండరెడ్డి, ఇతర నాయకులతో కలిసి ఇబ్రహీంపట్నంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మరోవైపు మర్రి నిరంజన్‌రెడ్డి కూడా తనకే బీఫామ్ వస్తుందని నమ్మకంతో ఉన్నారు. దీంతో ఇబ్రహీంపట్నంలో కాంగ్రెస్ పరిస్థితి మూడు గ్రూపులుగా తయారైంది.

సీపీఎం ఒంటరి పోరు

- 17 స్థానాల్లో పోటీకి నిర్ణయం
- బీజేపీని ఓడించేందుకు బీఆర్‌ఎస్‌కు మద్దతిస్తాం: తమ్మినేని వీరభద్రం

హైదరాబాద్, నవంబర్ 2 (నమస్తే తెలంగాణ): అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేయాలని సీపీఎం నిర్ణయించింది. మిర్యాలగూడ, వైరా స్థానాలపై తేల్చేందుకు తాము విధించిన డెడ్‌లైన్ ముగిసినప్పటికీ కాంగ్రెస్ స్పందించకపోవడంతో 17 స్థానాల్లో ఒంటరిగా పోటీ చేయనున్నట్టు ప్రకటించింది. రెండు, మూడు రోజుల్లో అభ్యర్థులను ప్రకటిస్తామని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. గురువారం ఆయన హైదరాబాద్‌లోని ఎంబీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. వైరా విషయం లో భట్టి విక్రమార్క మాట మార్చారని పేర్కొన్నారు. రాష్ట్రంలో బీజేపీ ఒక్క సీటునూ గెలవొద్దని, ఆ పార్టీని ఓడించేందుకు కొన్నిచోట్ల బీఆర్‌ఎస్, మరికొన్ని చోట్ల కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తామని స్పష్టం చేశారు. కమ్యూనిస్టుల్లేని శాసనసభ దేవుడు లేని దేవాలయం లాంటిదని వ్యాఖ్యానించారు. సీపీఐ పోటీ చేసే చోట తాము పోటీ చేయబోమని, ఆ పార్టీకే మద్దతిస్తామని స్పష్టం చేశారు.

సీపీఎం పోటీచేసే అసెంబ్లీ స్థానాలు

భద్రాచలం(ఎస్టీ), అశ్వారావుపేట(ఎస్టీ), పాలేరు, మధిర(ఎస్సీ), వైరా(ఎస్టీ), ఖమ్మం, సత్తుపల్లి(ఎస్సీ), మిర్యాలగూడ, నల్లగొండ, నకిరేకల్(ఎస్సీ), భువనగిరి, హుజూర్‌నగర్, కోదాడ, జనగామ, ఇబ్రహీంపట్నం, పటాన్‌చెరు, ముషీరాబాద్.

పొత్తులపై మాటమారిస్తే మంచిది కాదు

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

హైదరాబాద్, నవంబర్ 2 (నమస్తే తెలంగాణ): పొత్తులపై కాంగ్రెస్ మాటమారిస్తే మంచిది కాదని, పొత్తుపై నేడో, రేపో ఫైనల్ అవుతుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. కాంగ్రెస్‌తో పొత్తు ఉంటుందనే నమ్మకంతో ఉన్నామని చెప్పారు. గురువారం ఆయన హైదరాబాద్‌లోని మఖ్దూంభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. తమకు కొత్తగూడెం, చెన్నూర్, సీపీఎంకు మిర్యాలగూడ, వైరా ఇస్తామని కాంగ్రెస్ చెప్పిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ మాట తప్పితే సీపీఎంతో కలిసి ముందుకెళ్తామని స్పష్టం చేశారు. పొత్తులో సీట్ల కేటాయింపు జరిగిన తర్వాత కూడా కాంగ్రెస్ యూటర్న్ తీసుకోవడంపై సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ అసహనం వ్యక్తం చేశారు. నిశ్చితార్థం అయ్యాకయింకో అందమైన అమ్మాయి గాని అబ్బాయి గాని దొరికితే లాగేస్కుని పోవడం వ్యక్తి జీవితంలో అక్కడక్కడా జరగవచ్చేమో కానీ వ్యవస్థను కాపాడే రాజకీయాల్లో కూడా జరిగితే ఎలా? అంటూ ట్వీట్ చేశారు.

'కూనంనేని'పై సీపీఐ కౌన్సిలర్ల తిరుగుబాటు

కొత్తగూడెం సీటు బీసీకి ఇవ్వాలని తీర్మానం

భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 2 (నమస్తే తెలంగాణ): కొత్తగూడెంలో సీపీఐకి చెందిన కౌన్సిలర్లు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావుపై తిరుగుబాటు చేశారు. జిల్లా కేంద్రంలోని ఓ నాయకుడి ఇంట్లో గురువారం రహస్య సమావేశం నిర్వహించారు. కొత్తగూడెం సీటును ఎట్టిపరిస్థితుల్లోనూ కూనంనేనికి ఇవ్వకూడదని, బీసీ సామాజిక వర్గానికి చెందిన ఆ పార్టీ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషాకు ఇవ్వాలని తీర్మానం చేశారు. తమను కాదని కూనంనేనికి సీటు ఇస్తే మూకుమ్మడిగా పార్టీకి రాజీనామా చేస్తామని ప్రకటించారు. అసమ్మతి బృందంలో ఎనిమిది మంది కౌన్సిలర్లు, పలువురు సీపీఐ నాయకులు ఉన్నారు.

దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ
ఆపరేషన్ సర్కిల్, సికింద్రాబాద్
టెండరు ప్రకటన నం. 05/2023-24
దిగువ పనుల కొరకు అనుభవం కలిగిన వివిధ కాంట్రాక్టర్ల నుండి సీల్డు టెండర్లు కోరబడుతున్నవి. 1) స్టేషనరీ ఐటంల సరఫరా, 2) SE/OP/సికింద్రాబాద్‌లో FY 23-24 కొరకు ప్రింటెడ్ ఐటంల సరఫరా, 3), C-II క్యాంపస్, RP నిలయం, బొల్లారం, సికింద్రాబాద్ వద్ద 33/11KV హకీంపేట్ SS నుండి మొదలయ్యే లైన్ Fdr ద్వారా 11Kv లైన్ Allen యొక్క రీ-రూటింగ్. 4) సికింద్రాబాద్ సర్కిల్, బోయిన్‌పల్లి డివిజన్‌లో 33/11Kv HAL SS నుండి మొదలయ్యే 11Kv ఇండియా రబ్బర్ Fdr మరియు 11Kv శ్రీరామ Fdr యొక్క I/L. 5) 607.35KW తారాక్ యొక్క CLతో మొత్తం 650KVAచేస్తూ 585KW యొక్క CLతో 510 KVA అదనపు CMD విస్తరణ మొ.వి. వివరాలను వెబ్‌సైట్: www.tssouthernpower.com నుండి చూడవచ్చును.
సం/- సూపరింటెండింగ్ ఇంజినీర్, ఆపరేషన్, సికింద్రాబాద్ సర్కిల్
DIPR RO.No. 8222-PP/CL/ADVT/1/2023-24, Dt: 02-11-2023

భారత ప్రభుత్వం

రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ

సత్యమేవ జయతే

ప్రకటన

న్యూ ఢిల్లీ, 25 అక్టోబర్, 2023

S.O.4652(E).-జాతీయ రహదారుల చట్టం 1956 (48 ఆఫ్ 1956) లోని సెక్షన్ 3Aలోని సబ్-సెక్షన్ (1) (ఇకమీదట సదరు చట్టంగా నిర్దేశించబడును) ద్వారా సంక్రమించిన అధికారాల్ని వినియోగించుకుంటూ కేంద్ర ప్రభుత్వం **తెలంగాణ** రాష్ట్రంలోని **యాదాద్రి భువనగిరి** జిల్లాలో కి.మీ. 5.585 నుండి కి.మీ. 41.920 (RDO-చౌటుప్పల్) వరకు భూమి విస్తరణలో NH-930P లో గౌరెల్లి - వలిగొండ సెక్షన్ నిర్మాణం (వెడల్పు చేయుట/ పేవ్ షోల్డర్‌తో రెండు లేన్స్/ఫోర్ లేనింగ్ మొ॥వి), నిర్వహణ, మేనేజ్‌మెంట్ మరియు ఆపరేషన్ కొరకు దిగువ షెడ్యూలులో ఇవ్వబడిన సంక్షిప్త వివరణ గల భూమి ప్రజోపయోగార్థము కావలసియున్నదని సంతృప్తి చెందిన తరువాత సదరు భూమిని సేకరించాలనే ఉద్దేశాన్ని ఇందుమూలముగా ప్రకటిస్తోంది.

సదరు భూమిపై ఆసక్తి గల ఎవరేని వ్యక్తి సదరు చట్టంలోని సెక్షన్ 3C యొక్క సబ్-సెక్షన్ (1) క్రింద సదరు భూమిని పైన తెలిపిన ప్రయోజనం కొరకు అభ్యంతరం తెలియజేయువారు అధికారిక గెజిట్‌లో ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి ఇరవై-ఒక్క రోజులలోగా తెలియజేయవచ్చును.

అట్టి ప్రతి అభ్యంతరాన్ని సమర్థ ప్రాధికారి అనగా రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్, చౌటుప్పల్ వారికి వ్రాతపూర్వకముగా దానికి గల కారణాలు తెలియజేయవలెను మరియు సమర్థ ప్రాధికారి అభ్యంతరము తెలిపే వ్యక్తికి స్వయంగా లేదా లీగల్ ప్రాక్టీషనర్ ద్వారా తెలియజేసేందుకు అవకాశం కల్పిస్తారు మరియు అట్టి అభ్యంతరాలు విచారించిన తరువాత మరియు సమర్థ ప్రాధికారి అవసరమని భావిస్తే తదుపరి విచారణ జరిపిన తరువాత అభ్యంతరాలను అనుమతిస్తూ లేదా అనుమతించకుండా ఉత్తర్వు జారీచేస్తారు.

సదరు చట్టంలోని సెక్షన్ 3Cలోని సబ్-సెక్షన్ (2) క్రింద సమర్థ ప్రాధికారిచే ఇవ్వబడే ఏ ఉత్తర్వు అయినా తుదిగా వుంటుంది.

ఈ ప్రకటన పరిధిలో కవర్ చేయబడే భూమి ప్లాను మరియు భూమి ఇతర వివరాలు సమర్థ ప్రాధికారి యొక్క పైన తెలిపిన కార్యాలయంలో లభిస్తాయి మరియు ఆసక్తిగల వ్యక్తులు తనిఖీ చేసుకోవచ్చును.

షెడ్యూలు

తెలంగాణ రాష్ట్రంలోని యాదాద్రి భువనగిరి జిల్లాలో గౌరెల్లి - వలిగొండ సెక్షన్‌లో కి.మీ. 5.585 నుండి కి.మీ. 41.920 (RDO-చౌటుప్పల్) వరకు భూమి విస్తరణలో NH-930P పరిధిలోకి వచ్చే కట్టడాలు లేదా కట్టడాలు లేకుండా సేకరించనున్న భూమి సంక్షిప్త వివరణ.

రాష్ట్రం: తెలంగాణ — జిల్లా: యాదాద్రి భువనగిరి

క్ర. సం.	సర్వే/ప్లాట్ నెంబర్	భూమి రకం	భూమి స్వభావం	విస్తీర్ణం (చ.మీటర్లలో)	విస్తీర్ణం (హెక్టార్లలో)
1	2	3	4	5	6
తాలూకా: వలిగొండ					గ్రామం: పొద్దటూర్
1	1003	ప్రైవేట్ (పట్టా)	తరి (వెట్), వ్యవసాయ	2114.35	0.211435
2	876	ప్రైవేట్ (పట్టా)	తరి (వెట్), వ్యవసాయ	247.81	0.024781
3	880	ప్రైవేట్ (పట్టా)	తరి (వెట్), వ్యవసాయ	165.54	0.016554
4	885	ప్రైవేట్ (పట్టా)	తరి (వెట్), వ్యవసాయ	73.2	0.00732
5	886	ప్రైవేట్ (పట్టా)	తరి (వెట్), వ్యవసాయ	50.59	0.005059
6	897	ప్రైవేట్ (పట్టా)	(మెట్ట) వ్యవసాయ	151.76	0.015176
7	98	ప్రైవేట్ (పట్టా)	తరి (వెట్), వ్యవసాయ	679.16	0.067916
8	983	ప్రైవేట్ (పట్టా)	తరి (వెట్), వ్యవసాయ	1619.02	0.161902
9	984	ప్రైవేట్ (పట్టా)	తరి (వెట్), వ్యవసాయ	110.54	0.011054
10	989	ప్రైవేట్ (పట్టా)	తరి (వెట్), వ్యవసాయ	455.37	0.045537
11	992	ప్రైవేట్ (పట్టా)	తరి (వెట్), వ్యవసాయ	922.79	0.092279
12	నంబరు లేదు (బి)	ప్రభుత్వ (పట్టా)	నాలా(వాగు) వ్యవసాయేతర	6535.82	0.653582
13	నంబరు లేదు (సి)	ప్రభుత్వ (పట్టా)	రోడ్ వ్యవసాయేతర	695.83	0.069583
గ్రామం: వలిగొండ					
14	484	ప్రైవేట్ (పట్టా)	తరి (వెట్), వ్యవసాయ	557.06	0.055706
15	485	ప్రైవేట్ (పట్టా)	తరి (వెట్), వ్యవసాయ	332.3	0.03323
గ్రామం: లోతుకుంట					
16	100	ప్రైవేట్ (పట్టా)	తరి (వెట్), వ్యవసాయ	521.44	0.052144
17	99	ప్రైవేట్ (పట్టా)	తరి (వెట్), వ్యవసాయ	967.05	0.096705
గ్రామం: సంగం					
18	17	ప్రైవేట్ (పట్టా)	మెట్ట (డ్రై), వ్యవసాయ	225.4	0.02254
19	18	ప్రైవేట్ (పట్టా)	మెట్ట (డ్రై), వ్యవసాయ	365.2	0.03652
20	353	ప్రైవేట్ (పట్టా)	(మెట్ట) వ్యవసాయ	101.117	0.0101117
21	357	ప్రైవేట్ (పట్టా)	మాగాణి (వెట్), వ్యవసాయ	278.65	0.027865
22	372	ప్రైవేట్ (పట్టా)	మాగాణి (వెట్), వ్యవసాయ	636.64	0.063664
23	374	ప్రైవేట్ (పట్టా)	మాగాణి (వెట్), వ్యవసాయ	9263.75	0.926375
24	484	ప్రైవేట్ (పట్టా)	మాగాణి (వెట్), వ్యవసాయ	1263.59	0.126359
25	490	ప్రైవేట్ (పట్టా)	మాగాణి (వెట్), వ్యవసాయ	1056.05	0.105605
26	70	ప్రైవేట్ (పట్టా)	తరి (వెట్), వ్యవసాయ	53.17	0.005317
27	79	ప్రైవేట్ (పట్టా)	తరి (వెట్), వ్యవసాయ	218.5	0.02185
28	80	ప్రైవేట్ (పట్టా)	తరి (వెట్), వ్యవసాయ	413.74	0.041374
29	92	ప్రైవేట్ (పట్టా)	తరి (వెట్), వ్యవసాయ	81.42	0.008142
30	93	ప్రైవేట్ (పట్టా)	తరి (వెట్), వ్యవసాయ	293.05	0.029305
31	96	ప్రైవేట్ (పట్టా)	తరి (వెట్), వ్యవసాయ	424.57	0.042457
గ్రామం: రెడ్ల రాపాక					
32	363	ప్రభుత్వ (పట్టా)	మెట్ట (డ్రై), వ్యవసాయ	560.69	0.056069
33	398	ప్రైవేట్ (పట్టా)	తరి (వెట్), వ్యవసాయ	501.111	0.0501111
34	519	ప్రైవేట్ (పట్టా)	తరి (వెట్), వ్యవసాయ	268.76	0.026876
35	520	ప్రైవేట్ (పట్టా)	తరి (వెట్), వ్యవసాయ	146.34	0.014634
36	526	ప్రైవేట్ (పట్టా)	తరి (వెట్), వ్యవసాయ	985.13	0.098513
37	546	ప్రైవేట్ (పట్టా)	తరి (వెట్), వ్యవసాయ	16.6	0.00166
38	551	ప్రైవేట్ (పట్టా)	తరి (వెట్), వ్యవసాయ	1457.42	0.145742
39	నక్ష రోడ్	ప్రభుత్వ (పట్టా)	మెట్ట వ్యవసాయేతర	859.95	0.085995
గ్రామం: మల్లేపల్లి					
40	137	ప్రైవేట్ (పట్టా)	మెట్ట (డ్రై) వ్యవసాయ	314.28	0.031428
41	72	ప్రైవేట్ (పట్టా)	తరి (వెట్) వ్యవసాయ	1335.55	0.133555
42	91	ప్రైవేట్ (పట్టా)	మెట్ట (డ్రై) వ్యవసాయ	1472.48	0.147248
43	94	ప్రైవేట్ (పట్టా)	మెట్ట (డ్రై) వ్యవసాయ	984.19	0.098419
తాలూకా: బోధాన్ పోచంపల్లి					గ్రామం: పిల్లైపల్లి
44	320	ప్రైవేట్ (పట్టా)	మాగాణి (వెట్) వ్యవసాయ	40.86	0.004086
45	423	ప్రైవేట్ (పట్టా)	మెట్ట వ్యవసాయ	2175.18	0.217518
46	425	ప్రైవేట్ (పట్టా)	మాగాణి (వెట్) వ్యవసాయ	946.62	0.094662
47	428	ప్రైవేట్ (పట్టా)	మాగాణి (వెట్) వ్యవసాయ	223.81	0.022381
48	451	ప్రైవేట్ (పట్టా)	మెట్ట (డ్రై) వ్యవసాయ	853.4	0.08534
49	452	ప్రైవేట్ (పట్టా)	మెట్ట (డ్రై) వ్యవసాయ	1399.17	0.139917
50	454	ప్రైవేట్ (పట్టా)	మాగాణి (వెట్) వ్యవసాయ	1138.91	0.113891
గ్రామం: జగత్‌పల్లి					
51	17	ప్రైవేట్ (పట్టా)	మెట్ట (డ్రై) వ్యవసాయ	1480.76	0.148076
52	5	ప్రైవేట్ (పట్టా)	మెట్ట (డ్రై) వ్యవసాయ	225.18	0.022518
53	6	ప్రైవేట్ (పట్టా)	మెట్ట (డ్రై) వ్యవసాయ	228.22	0.022822
గ్రామం: జూలూర్					
54	364	ప్రైవేట్ (పట్టా)	మాగాణి (వెట్) వ్యవసాయ	166.15	0.016615
గ్రామం: పోచంపల్లి					
55	485	ప్రైవేట్ (పట్టా)	మెట్ట (డ్రై) వ్యవసాయ	27.52	0.002752
56	487	ప్రైవేట్ (పట్టా)	మెట్ట (డ్రై) వ్యవసాయ	1954.97	0.195497
57	525	ప్రభుత్వ (లావణి పట్టా)	మెట్ట (డ్రై) వ్యవసాయేతర	171.51	0.017151
58	533	ప్రైవేట్ (పట్టా)	మెట్ట (డ్రై) వ్యవసాయ	74.54	0.007454
59	536	ప్రైవేట్ (పట్టా)	మెట్ట (డ్రై) వ్యవసాయ	437.3	0.04373
60	548	ప్రైవేట్ (పట్టా)	మెట్ట (డ్రై) వ్యవసాయ	1707.45	0.170745
61	556	ప్రైవేట్ (పట్టా)	మాగాణి (వెట్) వ్యవసాయ	1267.15	0.126715
62	777	ప్రైవేట్ (పట్టా)	మెట్ట (డ్రై) వ్యవసాయ	1354.43	0.135443
63	783	ప్రైవేట్ (పట్టా)	మెట్ట (డ్రై) వ్యవసాయ	4965.36	0.496536
64	784	ప్రైవేట్ (పట్టా)	మెట్ట (డ్రై) వ్యవసాయ	1103.81	0.110381
గ్రామం: మెహర్‌నగర్					
65	15	ప్రైవేట్ (పట్టా)	మాగాణి (వెట్) వ్యవసాయ	954.33	0.095433
66	27	ప్రైవేట్ (పట్టా)	మాగాణి (వెట్) వ్యవసాయ	90.17	0.009017
67	29	ప్రభుత్వ (లావణి పట్టా)	మెట్ట (డ్రై) వ్యవసాయేతర	702.45	0.070245
68	32	ప్రైవేట్ (పట్టా)	మాగాణి (వెట్) వ్యవసాయ	56.79	0.005679
69	33	ప్రైవేట్ (పట్టా)	మాగాణి (వెట్) వ్యవసాయ	1210.13	0.121013
70	37	ప్రైవేట్ (పట్టా)	మాగాణి (వెట్) వ్యవసాయ	146.76	0.014676
గ్రామం: భీమన్‌పల్లి					
71	112/1	ప్రైవేట్ (పట్టా)	మాగాణి (వెట్) వ్యవసాయ	396.104	0.0396104
72	112/2	ప్రైవేట్ (పట్టా)	మాగాణి (వెట్) వ్యవసాయ	396.104	0.0396104
73	112/3	ప్రైవేట్ (పట్టా)	మాగాణి (వెట్) వ్యవసాయ	396.104	0.0396104
74	114	ప్రైవేట్ (పట్టా)	మెట్ట (డ్రై) వ్యవసాయ	185.28	0.018528
75	148	ప్రభుత్వ (లావణి పట్టా)	మెట్ట (డ్రై) వ్యవసాయేతర	4159.135	0.415914
76	149	ప్రభుత్వ (పట్టా)	మెట్ట	252.923	0.0252923
77	18	ప్రైవేట్ (పట్టా)	మాగాణి (వెట్) వ్యవసాయ	97.762	0.0097762
78	40	ప్రైవేట్ (పట్టా)	మాగాణి (వెట్) వ్యవసాయ	15.342	0.0015342
79	54	ప్రైవేట్ (పట్టా)	మాగాణి (వెట్) వ్యవసాయ	36.539	0.0036539
80	57	ప్రైవేట్ (పట్టా)	మాగాణి (వెట్) వ్యవసాయ	0.5855	5.86E-05
81	6	ప్రైవేట్ (పట్టా)	మాగాణి (వెట్) వ్యవసాయ	200.539	0.0200539
82	7	ప్రైవేట్ (పట్టా)	మాగాణి (వెట్) వ్యవసాయ	366.078	0.0366078
గ్రామం: కనుముక్కల					
83	244	ప్రైవేట్ (పట్టా)	మెట్ట (వ్యవసాయ)	50.59	0.005059
84	245	ప్రైవేట్ (పట్టా)	మెట్ట (డ్రై) వ్యవసాయ	486.91	0.048691
85	252	ప్రైవేట్ (పట్టా)	మాగాణి (వెట్) వ్యవసాయ	27.59	0.002759
86	260	ప్రైవేట్ (పట్టా)	మెట్ట (డ్రై) వ్యవసాయ	155.99	0.015599
87	56	ప్రైవేట్ (పట్టా)	మెట్ట (డ్రై) వ్యవసాయ	23.17	0.002317
88	66	ప్రైవేట్ (పట్టా)	మెట్ట (డ్రై) వ్యవసాయ	142.76	0.014276
89	67	ప్రైవేట్ (పట్టా)	మెట్ట (డ్రై) వ్యవసాయ	297.57	0.029757
90	68	ప్రైవేట్ (పట్టా)	మెట్ట (డ్రై) వ్యవసాయ	429.05	0.042905
91	82	ప్రైవేట్ (పట్టా)	మాగాణి (వెట్) వ్యవసాయ	253.42	0.025342
92	84	ప్రైవేట్ (పట్టా)	మెట్ట (డ్రై) వ్యవసాయ	414.67	0.041467
93	87	ప్రైవేట్ (పట్టా)	మెట్ట (డ్రై) వ్యవసాయ	1877.25	0.187725
గ్రామం: దంతూర్					
94	49	ప్రైవేట్ (పట్టా)	మెట్ట (డ్రై) వ్యవసాయ	586.3475	0.0586347
95	73	ప్రైవేట్ (పట్టా)	మెట్ట వ్యవసాయ	101.171	0.0101171
గ్రామం: వంకమామిడి					
96	184	ప్రైవేట్ (పట్టా)	మెట్ట (డ్రై) వ్యవసాయ	621.22	0.062122
97	190	ప్రైవేట్ (పట్టా)	మెట్ట (డ్రై) వ్యవసాయ	1553.69	0.155369
98	194	ప్రైవేట్ (పట్టా)	మెట్ట (డ్రై) వ్యవసాయ	569.6	0.05696
99	201	ప్రైవేట్ (పట్టా)	మెట్ట (డ్రై) వ్యవసాయ	578.05	0.057805
గ్రామం: ధర్మారెడ్డిపల్లి					
100	22	ప్రైవేట్ (పట్టా)	మెట్ట (డ్రై) వ్యవసాయ	2.648	0.0002648
101	26	ప్రైవేట్ (పట్టా)	మెట్ట (డ్రై) వ్యవసాయ	213.788	0.0213788
102	33	ప్రైవేట్ (పట్టా)	మెట్ట (డ్రై) వ్యవసాయ	587.2955	0.0587295
103	45	ప్రైవేట్ (పట్టా)	మెట్ట (డ్రై) వ్యవసాయ	65.342	0.0065342
				మొత్తం	8.042053

[F. No. 589/DPR/Gowrelly-Valigonda/DCE/EE/DEE1/AEE1/NH/2017/1/3A]
అభయ్ జైన్, డిప్యూటీ సెక్రటరీ